# కొత్త బంగారు లోకం



అనిసెట్టి శ్రీధర్ కథలు

అనిసెట్టి శ్రీధర్

కథలు

# కొత్త బంగారులోకం

KOTTA BANGARULOKAM
Short Story Anthology
by
ANISETTY SRIDHAR
Sr. Manager, Indian Overseas Bank
Andhra Loyola College Branch
Vijayawada - 520 008
Cell : 9866097518

*First Edition :*
October 2008

© Author

Copies : 1000

*Cover Design :* Narsim

Copies available at :
Navodaya Publishers, Karlmarx Road, Vijayawada
Navodaya Book House, Opp. Aryasamaj, Hyderabad
Visalandhra Book House, all Branches
Prajashakthi Book House, all Branches

*Laser Type Setting & Printing :*
Sri Sri Printers
Vijayawada - 520 002
Cell : 9490634849

*Price :* Rs. 50/-

# అంకితం

ఈ కథలలోని  పాత్రలు – గోపాలం,
రాణి, కొలంబస్, పార్థు, పెద్దాయన,
చినబాబు, విపిన్‌బాబు వంటి వ్యక్తులకు
మరియు
కొత్త బంగారులోకాన్ని సృష్టించడానికి
ప్రయత్నించే ప్రతి ఒక్కరికీ

– శ్రీధర్

ఈ కథలను ప్రచురించిన పత్రికలకు,

ఆ యా సంపాదకులకు...

ముందుమాట వ్రాసిన

మునిపల్లె రాజు గారికి...

నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి...

కృతజ్ఞతలు

– శ్రీధర్

# మూడవ పావురం చెప్పిన కథలు

శ్రీధర్ అనిసెట్టి - ఒక అకళంక అంతర్ముఖుడుగా, తన ఒంటరితనపు నిశ్శబ్దమే తనకు తెలిసిన భాషగా, తన సంవేదనల సంక్లిష్టత, అనుభూతుల అవ్యక్తతా - పెనుభారమైపోయినప్పుడు తన అస్మితను కాపాడగల విశాల మైదానంలో కాలిబాటను అన్వేషిస్తున్న యువపాంథుడిగా, ప్రాణవాయువు కోసం కరద్వయం జోడించి ఆకసం వైపు చూస్తున్న అసహాయ వ్యాకులితుడుగా - మా ప్రప్రథమ ప్రత్యక్ష పరిచయంలో కనిపించాడు.

శ్వేతకపోతం లాగా - నా ఎదుటి కుర్చీలో ముడుచుకుని కూర్చున్నాడు - కొంతసేపు.

"టీ.... కాఫీ... మంచినీళ్ళు?"

ముక్కుకు అడ్డం పెట్టుకున్న తెల్ల కర్చీఫ్ తొలగిస్తూ "ఏమీ వద్దండీ.... మా నాన్నగారి కథకు మీరు వ్రాసిన పరిచయం అద్భుతంగా ఉంది. థాంక్సండీ. ఆయన పాత కథల గురించిన వివరాలేమైనా ఉన్నాయేమోనని..." అన్నాడు ఎట్టకేలకు.

ఆ కథ శీర్షిక "ఎవరు?ఎందుకు? ఏమిటి?" ఆనాటి భారతి మాసపత్రికలో. ఆ కథనిండా స్పిరిచ్యువల్ అశాంతి. కల్లోల మహానగర జీవితపు భయాందోళనలు. సృజనాత్మక వ్యాకులత - ఆ కథాశైలి.

కథకుడు - అనిసెట్టి అప్పారావు.

ఆయనే - "మా నాన్నగారు"

నాకెంతో ఆప్తుడు. చింతనాశీలి. అత్యంత సున్నితంగా కళాత్మక స్వప్నాల కోసం అన్వేషిస్తూనే, మరణప్రక్రియకు అనేక భాష్యాలు చెబుతూ, ప్రతి తాత్కాలిక మరణానుభవం తర్వాత ఒక కథను రచిస్తూ, అందరికీ విశ్వాసం పంచిపెడుతూ, తను నమ్మిన విలువలన్నీ తన ప్రథమ ప్రయత్నం సినిమాతోనే కనుమరుగైపోగా - అర్థాంతరంగా ఈ లోకం నుండి నిష్క్రమణ లోయలోకి వెళ్ళిపోయాడు. విశిష్ట వాక్యనిర్మాణ కౌసల్యం, విచిత్ర కలం పేర్లతో కథలు మిగిల్చిపోయాడు.

శ్రీధర్‌తో "ప్రత్యక్ష పరిచయం" అన్నాను కదా. ఇప్పుడిక పరోక్ష పరిచయ నేపథ్యం. అతని సాంస్కృతిక వారసత్వపు మూలాలు (లేక) early spiritual nourishment– 'త్రివేణి' - కోలవెన్ను రామకోటేశ్వరరావు, శ్రీ నాయని సుబ్బారావు, శ్రీ బెల్లంకొండ రాఘవరావు, బెల్లంకొండ

రామదాసు, కవి ఏల్చూరి సుబ్రహ్మణ్యం, సోదరుడు విశ్వ విఖ్యాత వేణుగానలోలుడు పండిట్ ఏల్చూరి విజయరాఘవరావు, బహుముఖీన సాహితీ ప్రక్రియల్లో మేటి జోధ అనిపించుకున్నా - తను వ్యాస సంతతివాడినే అన్న వినయప్రకటనతో తృప్తి పడిన అభ్యుదయ కవీ, విశాల హృదయుడు అనిసెట్టి సుబ్బారావు వంటి నర్సరావుపేట సాహిత్య నందనవనపు ఫల వృక్షాల నీడల్లో.

అనిసెట్టి సుబ్బారావు - డబ్బింగ్ సినిమాలకు శ్రీశ్రీ వలెనే - సింక్రనైజేషన్‌లో రవ్వంత తడబాటు లేకుండా పాటలూ పదాలూ కూర్చినవాడు. ఉద్యోగం, ఉపాధిలేని కవులకు, రచయితలకు మద్రాసులో తన ఇంటిని విశ్రాంత మందిరంగా మార్చినవాడు. ఎన్ని వైయక్తిక విప్లవ గీతాలు వెలువరించాడో అన్ని భవభూతి ఆత్మఘోషల వంటి కరుణాత్మక బిచ్చగాళ్ళ పదాలనూ రచించినవాడు - ఈ పెద్ద అనిసెట్టి. శ్రీధర్ పెదనాన్న.

ఈ అనిసెట్టి సోదరులిద్దరూ శ్రీధర్ ఆలోచనా విధానానికి, రచనా స్వప్నాలకు రోల్‌మోడల్స్ అనుకుంటాను. అనుకోవడమేమిటి? వారి భావభూమిని ఆధునికం చేస్తున్న మూడవ కపోతం - ఈ శ్రీధర్.

హిందీ సాహిత్యకారులు - అంతర్ముఖులైన రచయితలను ''ఆత్మలీనులు'' అంటుంటారు. వారి సిద్ధాంతాన్ని ఇంకా పొడిగిస్తే ఆత్మలీనులైన వ్యక్తులు కవిత్వం వైపు మొగ్గుతారు కానీ, కథాకారులు కాలేరు. ఇక్కడ కొంత విరోధాభాసం ఉంది. శ్రీధర్ ఒక సామాజిక వ్యక్తిగానూ, రహస్యమయ అధ్యయన శీలత్వం లోనూ అంతర్ముఖుడు - గొప్ప introvert... కానీ అతని రచనల్లో ఆ రహస్యలిపి కనిపించదు. అంతా బహిర్ముఖమే. సూచ్యం - వాచ్యం - ఇంత విభిన్నంగా ఇతరుల రచనల్లో కనబడవు. శ్రీధర్ - తన ప్రతి కథలోనూ extrovert గానే జోక్యం కలగజేసుకుంటాడు. తన ప్రతి కథ తాత్వికభూమినీ తనే శాసిస్తాడు. తనకీ ప్రపంచానికీ ఎక్కడా సామరస్యం లేదు. చలం గారు నిర్వచించినట్లు నిరంతర అంతర్ బహిర్ యుద్ధారావమే అతని రచనా వ్యాసంగం. వృత్తి, ప్రవృత్తుల నిత్యపోరాటమే దాని సారాంశం.

అతని కథా వస్తువుల ఎన్నిక వెనుక ఉన్న ఈ నేపథ్యాన్ని గుర్తుంచుకుంటే కఠిన వాస్తవిక ధోరణిలో (naked realism) మన ముందుంచిన ఈ కథలతోనే అతడు మనకు ఆత్మీయుడుగా కనపడతాడు. మన దీవెనలందుకొంటాడు. ఆధునిక మానవ సామాజిక, సామూహిక విషాదాలను, వ్యక్తిగత వైక్లబ్యాలను - భావచిత్రాలుగా, హృదయంగమ వచన కవితల శైలిలో మనకందిస్తున్న ఈ శ్రీధర్ ఒక compulsive writer కాలేడు. తన గుండె మండినప్పుడూ, తన నేత్రాలు దుఃఖాశ్రువులతో మసకబారినప్పుడు మాత్రమే - వ్యంగ్య బాణాలతోనో, అంత కఠినం గాని symbols తోనో, అర్థమయ్యే Imageries తోనో - ఒక్కొక్క

టీ.వీ. ఎపిసోడ్‌గా దృశ్యమాలికలుగా అతని కథలు వస్తాయి-చీకటి నుండి వెలుగులోకి. యధార్థంగా కొన్నేళ్ళ క్రితం ప్రఖ్యాత కథానికలను టీ.వీ. ఎపిసోడ్స్‌గా మలిచే ప్రయత్నం చేసాడు. అప్పటి కలుషిత ప్రపంచం ముందు తన భావ సౌందర్యపుష్పం వాడి భూపతనం కాక తప్పలేదు.

Indians are incorrigible Lotus eaters అని జర్మన్ కౌంట్ కీసర్లింగ్ కాబోలు అన్నాడు. అనిసెట్టి శ్రీధర్ is also a Lotus eater. అతని భవభూతి వెనక అదృశ్యవ్యక్తిగా ఒక విదూషకుడు ఉంటాడు. లేదా ఒక చార్లీ చాప్లిన్ కూడా దాగి ఉండవచ్చు. పాఠకుడు సెంటిమెంటల్ లోయల్లోకి జారిపోయి కన్నీళ్ళు కార్చకుండా వీళ్ళు ఆసరాగా నిలుస్తారు. ఇదీ శ్రీధర్ కథా నిర్మాణ వ్యూహం అని నా అంచనా.

అతని కథలన్నిటి మీదా వింగడింపు అనబడే విమర్శకు నేను పూనుకోవడం లేదు. రచయితతో పాఠకుణ్ణి కరచాలనం చేయించి తప్పుకోవడం నా సహజతత్వం. సమకాలీన భౌతిక, ఆర్థిక, ఆధ్యాత్మిక అల్లకల్లోలాల నన్నిటినీ స్పృశించిన కథకుడు - దళారులు, కపట పురోహితులూ, టి.ఎస్.ఇలియట్ చెప్పిన నాలుగు రకాల విమర్శకులతో (Incomplete, spurious, dogmatic and technical) ప్రమేయం లేకుండా పాఠకులతో నేరుగా సంభాషిస్తేనే ఫలవంతమైన రసాస్వాదన కలుగుతుందని కూడా నా అనుభవైక విశ్వాసం. అయినా కూడా బుద్ధిచాపల్యం - మనోనిగ్రహం కన్నా శక్తివంతమైన మేధోప్రక్రియ. కీ॥శే॥ వాకాటి పాండు రంగారావు గారికి క్రొత్త కథకుల స్పార్క్ గుర్తించడం ఎంతో ఇష్టమైన హాబీ. ఆడెపు లక్ష్మీపతి, నవులూరి వెంకటేశ్వరరావు, శ్రీవల్లీ రాధిక, జర్మన్ సాహిత్యవేదాంతి ఎం.ఎస్.మూర్తి, అనంతపురం స్వామి, నెల్లూరు జిల్లా ఉమామహేశ్వరరావు (నాకుజ్ఞాపకం లేని మరికొన్ని పేర్లు) - వీళ్ళ ప్రస్తావన చేస్తుండేవారు.

ఆ సమయంలోనే అనుకుంటాను మిత్రుడు శ్రీపతి వచ్చి "నేను, వాకాటి, మధురాంతకం రాజారాం గారు ఒక మంచి కథను ప్రథమ బహుమతికి ఎంపిక చేశాం. ఇంటిపేరు అనిసెట్టి. మీకు తెలిసుండొచ్చు" అని యధాలాపంగా చెప్పాడు.

అతనిది ఉన్నత కక్ష్యలో ప్రసరించే సాహిత్యాభిరుచి.

ఆ కథానిక శీర్షిక - 'పాత సామాను' అనిసెట్టి శ్రీధర్ కాల్పనిక సాహిత్యంతో నా ప్రథమ పరిచయం అది. భారతీయ కుటుంబ మనోహర మానవీయ సంస్కృతిలో utilitarian సిద్ధాంతం ప్రవేశించిందని తెలిపిన మేల్కొలుపు కథ-ఇది. వృద్ధాశ్రమాల గూర్చిన పరిశోధనా వ్యాసాలకు - పరిచయ వాక్యం ఈ కథ. షాపింగ్‌మాల్స్ ధాటికి చిన్న చిన్న దుకాణాలన్నీ

మాయమైపోతున్నట్లే మంచం పట్టిన ముసలమ్మలూ మ్యూజియంలో ఈజిప్షియన్ మమ్మీలుగా మారిపోయే దుర్దినాల ఆవిర్భావపు అర్థరాత్రి కేక ఈ కథానిక.

ఏ మిలిటెంట్ స్త్రీ వాదీ " స్త్రీ వేదం" కథలో మిళితమైన structural beauty తో స్త్రీ వేదనను వర్ణించినట్లు నా ఎరికకు రాలేదు.

అజ్ఞానపు చీకటిలో మగ్గుతూ, వెలుతురులోకి వెళ్ళడానికి భయపడుతూ, వెలుతురనేది ఒకటి ఉందనే స్పృహ కూడా లేని స్త్రీ స్వాతంత్ర్యాన్ని పురుషుడు ఎంత సున్నితంగా హత్య చేస్తాడో "స్పృహ" కథలో చదవాల్సిందే.

మానవావేదనల అక్షరరూపాలకు కొత్త ఆహార్యం తొడిగినవారే post modern writers. వృత్తిరీత్యా శ్రీధర్ బ్యాంకింగ్ వ్యవస్థకు చెందినవాడు గనుక అతను ఆ కుంభకోణాల మీద ఒక ప్రామాణిక రచన చేశాడా అని అనుమానిస్తున్నప్పుడే - 'బాధ్యత' కథ తీగెలాగా తగిలింది. అమెరికన్ రచయితలు ఏ వ్యవస్థ గురించి రాసినా ఎంతో పరిశోధన తర్వాతనే. Herald Robins గొప్ప ఉదాహరణ. ఈ కథలో పరిశోధనాత్మక విస్మయ సత్యాలెన్నో ఉన్నాయి. అంతే కాదు ఈ కథాశైలి హేళనోక్తి పునాదిగా గల సరళ గ్రాంధికం. ఒక ఆధునికమైన శ్లేష ఉన్నది. ఇది చాలా మంచి ప్రయోగం. మచ్చుకు మాత్రమే ఈ ఉద్ఘాటనలు. ఈ lean volume లోని కథలన్నీ లోకంలోని శోకాలకు అంతర గాంధారాలే.

కవి అనిసెట్టి సుబ్బారావు - బ్రతుకును ఇట్లా గేయంలో నిర్వచించాడు.

"భయం భయం బ్రతుకు భయం! బ్రతుకు భయం భయం ! అన్నా మనకీ లోకం పన్నిన పద్మవ్యూహం!" అందులో కులం ఒకటి.

ఆ పద్మవ్యూహాన్ని ఛేదిస్తున్న అతని వారసుడికి నా సలహా ఒక్కటే.

"సంవత్సరానికి ఒక్క కథ రాయడంతో సరిపుచ్చుకోవద్దు. ఈ ఆత్మఘోషలు (Personal cries) సదా మోగాల్సిందే. మోగి మార్పు తేవాల్సిందే.!"

**– మునిపల్లె రాజు**

వినాయకచవితి

3 సెప్టెంబర్, 2008

# కథా క్రమం...


| | | |
|---|---|---|
| 1. | మద్దతు | 11 |
| 2. | స్పృహ | 20 |
| 3. | పాత సామాను | 29 |
| 4. | సహాయం | 36 |
| 5. | నెత్తురు కూడు | 43 |
| 6. | కొలంబస్ | 53 |
| 7. | తుఫాన్ | 63 |
| 8. | స్త్రీవేదం | 71 |
| 9. | తీరం చేరని నావ | 81 |
| 10. | మగాడి పశ్చాత్తాపం | 92 |
| 11. | పుత్రోత్సాహం | 103 |
| 12. | కొత్త బంగారులోకం | 117 |
| 13. | బాధ్యత | 126 |
| 14. | జనజీవన స్రవంతి | 134 |
| 15. | షోకేస్ | 145 |

# మద్దతు

గోపాలం తెలివితక్కువ వాడు కాడు. గోపాలం జోకర్‌లా ప్రవర్తించడు. అయినా గోపాలం అంటే చాలామందికి హేళన.

గోపాలం ఎవరి దగ్గరా అప్పులు చేసి ఎగ్గొట్టలేదు. ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చెయ్యలేదు. ఎవరి స్థలాన్నీ, పొలాన్నీ ఆక్రమించుకోలేదు. అయినా గోపాలం అంటే చాలామందికి కోపం.

గోపాలం నిగర్వి. ఎవరినీ పల్లెత్తుమాట అనడు. అయినా గోపాలం వల్ల చాలా మందికి మనస్తాపం.

గోపాలం ఉదయాన్నే పక్కవాళ్ళ దిన పత్రిక తెచ్చుకుని చదివెయ్యడు. ఇప్పుడే వస్తానని మిత్రుడి స్కూటర్ తీసుకుని పెట్రోల్ టాంక్ ఖాళీ చేసి ఇవ్వడు. అయినా గోపాలం వల్ల అనేకమందికి ఇబ్బంది.

గోపాలం ప్రభుత్వోద్యోగి. ఉన్నతాధికారి. గోపాలానికి ఉద్యోగం వచ్చినపుడు అతడిని ఎరిగున్న వాళ్ళంతా సంతోషించారు. కానీ రాను రానూ అతడి వ్యవహారం చూసి మగవాళ్ళు ముక్కున వేలేసుకున్నారు. ఆడవాళ్ళు బుగ్గలు నొక్కుకున్నారు. 'జీతం తప్ప గీతం ముట్టడట' అని ప్రపంచంలో ఎనిమిదో వింత అన్నట్టు చెప్పుకున్నారు.

తమ బిల్స్ పాస్ కావడం లేదని కాంట్రాక్టర్లకు కోపం. తమని లంచాలు తాకనివ్వడం లేదని క్రింది ఉద్యోగులకు కోపం. పెద్ద కంపెనీలో చిన్న ఉద్యోగం వేయించగల పలుకుబడి ఉన్నా ఉపయోగించడని గోపాలం తమ్ముడికి కోపం.

ఈసరికి మూడు ఇళ్ళూ, ఆరు స్థలాలూ సంపాదించాల్సినవాడు ఒక్క ఇల్లు కూడా కట్టించలేకపోయాడని తల్లిదండ్రులకి, భార్యకి మనస్తాపం.

గోపాలం నీతిమంతుడిగా ఉండటం వలన పై అధికారులకి, రాజకీయ నాయకులకి ఇబ్బంది.

గోపాలం ముందు డబ్బు కట్టలు పెట్టారు.

గోపాలం వాటిని చిత్తు కాగితాల్లా చూశాడు.

బంగారు బిస్కట్లు పెట్టారు.

గోపాలం వాటిని కనీసం బ్రిటానియా బిస్కట్లలాగ కూడా చూళ్ళేదు.

అందమైన పిల్లని చూపించారు.

ఆ పిల్ల సన్యాసినిగా మారిపోయింది.

పదోన్నతి ఆశ చూపించారు.

ఉహూ!

రాకుండా ఆపుతామని హెచ్చరించారు.

ప్చ్!

బదిలీ చేస్తామని బెదిరించారు.

చేశారు.

గోపాలానికి తెలిసిన నమ్మకమైన నైపుణ్యం గల పాకర్స్ & మూవర్స్ సిద్ధంగా ఉండే వాళ్ళు.

పోనీ మీరు చూసీ చూడనట్టు ఉండమన్నారు సహోద్యోగులు. నీలాంటి వాళ్ళకు ఇలాంటి ఉద్యోగం ఎందుకోయ్! హాయిగా ఏ లెక్చరర్‌గానో పని చేసుకోక అని విసుక్కున్నారు పైవాళ్ళు. బ్రతిమలాడారు.

గోపాలం మితభాషి.

గోపాలం ఇంట్రావర్ట్.

ఏపీ పని చెయ్యక మాటలతో హింసించారు. చేతకాని దద్దమ్మ అన్నారు. పిరికివాడు అన్నారు. అనుభవించటం చేతకానివాడు అన్నారు. ఈ శతాబ్దంలో తప్ప పుట్టాడన్నారు. మగాడు కాదన్నారు. ఆడవాళ్ళే నయం అన్నారు. కనీసం ఈనాటి రాజకీయ నాయకురాళ్ళని చూసైనా నేర్చుకో అన్నారు. ఉలిపికట్టె అన్నారు. ముక్కుకు సూటిగా పోతే నీ ముక్కు పచ్చడవుతుందన్నారు. మా ఉసురు మీకు తగులుతుందన్నారు. ప్రసాదం చేతికిచ్చి మీరీ డిపార్ట్‌మెంట్ నుండి మరోచోటికి త్వరగా బదిలీ అవ్వాలని పూజ్జేశాం అన్నారు. నువ్వెట్లా బతుకుతావురా నాయనా అని తల్లిదండ్రులు బాధపడ్డారు.

గోపాలం మనసు మెత్తన. దానికి తూట్లు పడ్డాయి. పడుతూనే ఉన్నాయి. అతడి హైట్ ఆఫ్ ఫూలిష్‌నెస్ అనగా మూర్ఖత్వానికి పరాకాష్టగా రెండు సంఘటనలు చెప్పుకుంటారు. వినండి.

❊ ❊ ❊

"మేం చెప్పేవేవీ తలకెక్కవు. కనీసం ఒక ఇల్లు సమకూరేలా చూడండి" అని, "అందులో ఏమీ తప్పులేదు కదా. అబ్బే నాకు తెలియని ధర్మసూక్ష్మం ఇంకేమైనా మిగిలుంటే చెబుతారనీ" అంది గోపాలం శ్రీమతి వ్యంగ్యంగా.

అగ్గిపుల్లా, సబ్బుబిళ్ళా కొనేవాళ్ళెవరూ అమ్మేవాడిని ఎందుకు అమ్ముతున్నావని అడగరు. అది వ్యాపారం అని తెలుసును కాబట్టి. అయితే ఇళ్ళ స్థలాలు కూడా ఒక వ్యాపారవస్తువే అని అర్థం చేసుకునే సహృదయం గోపాలానికి ఉండక్కర్లేదూ!

ఊరి పొలిమేరల్లో కొత్తగా వెలసిన కాలనీలో ఒక స్థలం చూపించాడు గోపాలానికి మిత్రుడొకడు. గోపాలానికి ఆ ప్రదేశం నచ్చింది. స్థలం యజమానిని కలుసుకోవడానికి వెళ్ళే రోజు గోపాలం శ్రీమతి గోపాలానికి ఇష్టమయిన టిఫిన్ చేసి పెట్టింది.

నగరం నడిబొడ్డున సొంత ఇల్లున్న ఆసామిని పట్టుకుని ఊరి చివర ఇల్లు కట్టుకోకుండా స్థలం అమ్మేస్తున్నారేమిటి అని అమాయకంగా అడిగాడు గోపాలం.

మూడేళ్ళక్రితం ఆ స్థలం ఆ ఆసామికి గజం నాలుగు వందల చొప్పున హస్తగత మయింది. ఇప్పుడు గజం ధర వెయ్యి రూపాయలు. రెండున్నర రెట్లు ధనవృద్ధి ఒళ్ళు అలవకుండా. గర్వంగా మీసం మెలేశాడు.

మాట్లాడటం ఒక కళ అయితే ఎదుటి మనిషిని నొప్పించకుండా విమర్శించడమనేది మహా గొప్పకళ. ఈ కళ గోపాలానికి అబ్బలేదు. ఈ జన్మకి అబ్బుతుందనే ఆశేలేదు. లేకపోతే "మూడేళ్ళుగా ఈ స్థలాన్ని బ్లాక్ చేసి ఉంచారా" అంటాడా!

అవతలి వ్యక్తి కనుబొమ్మలు ముడివేసి, ముఖం చిట్లించి 'అంటే!' అని రెట్టించినపుడు, మిత్రుడి సంజ్ఞతో అర్థం చేసుకోనక్కర్లా?

"మూడేళ్ళ క్రితం ఇక్కడ ఇల్లు కట్టుకుందామనుకున్న వాళ్ళకి స్థలం దొరక్కుండా చేసినట్టేగా" అనేశాడు.

ఎదుటి మనిషి కోపంతో తారాజువ్వలా పైకి లేచాడు. ముక్కుపుటాలదిరాయి. పళ్ళు కొరకటమొక్కటే తక్కువ.

"అంటే నేను బ్లాక్ మార్కెటీర్ననా మీ ఉద్దేశ్యం. మాటలు జాగ్రత్తగా రానీయండి. నేను చేసింది తప్పని ఏ చట్టంలో ఉందో చూపించండి. నా ఇష్టం వచ్చినదాంట్లో పెట్టుబడి పెడతాను. ఏం నష్టం వస్తే మీరు ఇచ్చుకుంటారా?"

యుద్ధం మొదలైంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=75**